క్లుప్తంగా

రాత్రి 9 గంటల వరకూ పోలింగ్

జలుమూరు: మండలంలోని పలు పోలింగ్ కేంద్రా ల్లో సోమవారం రాత్రి తొమ్మిది గంటల వరకూ పోలింగ్ కొనాసాగింది. జలుమూరు మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మధ్యాహ్నం వరకూ పోలింగ్ మందకొడిగా సాగగా.. సాయంత్రం నుంచి ఊపందుకుంది. దీంతో కేంద్రాల వద్ద ఓటర్లు బారులుదీరారు. అందవరం, అల్లాడ, చల్ల వానిపేట, తిమడాం, శ్రీముఖలింగం గ్రామాల్లో ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ అరగంట ఆలస్యం అయ్యింది. కాగా కరకవలస, అందవరం, జోనంకి, అల్లాడ తదితర పంచాయతీల్లో రాత్రి తొమ్మిది గంటల తరువాత కూడా ఓటింగ్ కొనసాగింది.

పోలింగ్ కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు



వైద్య శిబిరంలో సిబ్బందికి సూచనలు చేస్తున్న డీఐవో ఈశ్వరి

నరసన్నపేట: జిల్లా వ్యాప్తంగా ప్రతీ పోలింగ్ ప్రాంతంలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహించామని డీఐఓ ఈశ్వరి సోమవారం చెప్పారు. మండలంలోని దేవాది పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆమె పరిశీలించారు. వేసవి దృష్ట్యా.. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వీటిని ఏర్పాటు చేశామని అన్నారు. బీపీ, సుగర్ రోగులు వచ్చి వినియోగించుకున్నారన్నారు. ఈసందర్భంగా వైద్య సిబ్బందికి ఆమె పలు సూచనలు చేశారు.

మొరాయించిన ఈవీఎంలు.. ఆలస్యంగా పోలింగ్



సారవకోటలో ఈవీఎం మొరాయించడంతో క్యూలో వేచిఉన్న ఓటర్లు

సారవకోట: సారవకోట మండలంలో చెదుమదురు సంఘటనలు తప్ప పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన ఎన్నిక లలో సారవకోట, మదనాపురం, కొత్తూరు, కిడిమి గ్రామాల్లో ఈవీఎంలు కాస్త మొరాయించడంతో సుమారు గంట పాటు పోలింగ్ ఆలస్యంగా జరిగింది. అనంతరం ఓటింగ్ శాతం పెరిగి సాయంత్రం కల్లా పూర్తి అయ్యింది. కొత్తూరు, బుడితి గ్రామాలలో సాయంత్రం ఆరు గంటల తరువాత కూడా ఓటర్లు ఉండటంతో వారికి అధికారులు స్లిప్పులు అందజేసి పోలింగ్ పూర్తి చేశారు. 78.64 శాతం పోలింగ్ శాతం నమోదైంది. కాగా పురుషులకంటే మహిళలు ఎక్కువ మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఉత్సాహంగా ఓటేసిన గిరిజన మహిళలు



తొలుసూరుపల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్న శతాధిక వృద్ధురాలు

టెక్కలి రూరల్: జీడిపేట గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో గిరిజనులు వారి సంప్రదాయ దుస్తుల్లో వచ్చిన ఓటు హక్కుని వినియోగించుకున్నారు. చీరలు కట్టుకుని నృత్యాలు చేసుకుంటూ వచ్చి ఓటును వేశారు. అలాగే తొలుసూరుపల్లి గ్రామంలో వందేళ్ల వృద్ధురాలు ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.

సంతబొమ్మాళిలో స్వల్ప ఘర్షణలు



సంతబొమ్మాళి: నౌపడలో క్యూలో ఉన్న ఓటర్లు

సంతబొమ్మాళి: సంతబొమ్మాళి మండలంలో సోమవారం జరిగిన ఎన్నికలు చిన్నపాటి ఘర్షణలు మినహా ప్రశాంతంగా ముగిశాయి. కొన్నిచోట ఈవీఎంలు మొరాయించడంతో వాటి స్థానంలో కొత్తవి అమర్చి పోలింగ్‌ను అధికారులు కొనసాగించారు. ఎండతీవ్రత ఎక్కువగా ఉండడంతో కొన్నిచోట్ల వృద్ధులు ఇబ్బంది పడ్డారు. కొల్లిపాడు, లక్కివలస గ్రామాల్లో పోలింగ్ మందకొడిగా సాగింది. ఎన్నికల సమయం ముగిసినప్పటికీ ఓటర్లు క్యూలో ఉండడంతో వారికి స్లిప్పులు అందించిన అధికారులు ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు. రాత్రి 9.30 గంటల వరకూ పోలింగ్ జరిగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. సాయంత్రం ఐదు గంటలకు మండలంలో 73 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు పేర్కొన్నారు.



టెక్కలి: పోలవరంలో పోలింగ్ అనంతరం ఈవీఎంలకు సీలు వేస్తున్న సిబ్బంది



నరసన్నపేట: ప్రభుత డిగ్రీ కళాశాల వద్ద పోలింగ్‌పై పోలీస్ అధికారులతో మాట్లాడుతున్న డీఐజీ విశాల్ గున్ని



నరసన్నపేట: జూనియర్ కళాశాల వద్ద పోలీస్ అధికారులకు సూచనలు చేస్తున్న ఎస్పీ జి.ఆర్.రాధిక

ఓట్ల పండుగ ప్రశాంతం

సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన పోలింగ్ ప్రక్రియ చెదురు మదురు ఘటనలు మినహా ప్రశాంత వాతావరణంలో సోమవారంతో ముగిసింది. ఉదయం ఏడు గంటలకే చాలా కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దివ్యాంగులు, అవ్వాతాతలు ఎండను సైతం లెక్కచేయకుండా పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. యువ ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. కొన్నిచోట్ల ఈవీఎంలు మొరాయించడంతో అధికారులు అప్రమత్తమై సమస్యను పరిష్కరించారు.





టెక్కలి: పోలవరం కేంద్రంలో బారులుదీరిన ఓటర్లు (ఇన్‌సెట్లో) కోటబొమ్మాళి: చవితిపేటలో దివ్యాంగుడిని భుజాలపై తీసుకెళ్తున్న చిట్టివలస సర్పంచ్ సంపతిరావు వెంకటరమణమూర్తి

- కొన్నిచోట్ల స్వల్ప ఘర్షణలు
- ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్న యువ ఓటర్లు
- మబగాంలో ఓటు హక్కు వినియోగించుకున్న నరసన్నపేట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్
- కణితూరులో ఓటు వేసిన ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్

పోలాకి:

పోలాకి మండలంలోని 71 పోలింగ్ కేంద్రాల్లో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. నరసన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ తన స్వగ్రామం మబగాంలో కుటుంబసభ్యులతో కలసి ఓటుహక్కును వినియోగించుకున్నారు. మబగాం, ఈదులవలస, తలసముద్రం, బెలమర, సుసరాం, వెదుళ్లవలస తదితర చోట్ల ఓటర్లు ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయటాన్ని జీరించుకోలేని టీడీపీ శ్రేణులు చిన్నపాటి ఘర్షణలకు పాల్పడ్డారు. అయితే దీన్ని ముందుగానే గమనించిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఎక్కడికక్కడ గట్టి కౌంటర్లు ఇచ్చారు. పోలీసులు కొన్నిచోట్ల అలసత్వం ప్రదర్శించటంతో మద్యం ప్రియులు ఎన్నికల క్యూలైన్ల వద్ద హడావుడి చేశారు.

నరసన్నపేటలో..

నరసన్నపేట మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం మడపాం, దేశవానిపేటతో పాటు మరికొన్నిచోట్ల ఈవీఎంలు మోరాయించాయి. గోపాలపెంట, పోతయ్యవలసల్లో చిన్న చిన్న ఘర్షణలు తలెత్తాయి. గోపాలపెంటలో పోలింగ్ కేంద్రం వద్ద తోపులాట జరిగింది. దీంట్లో టీడీపీ, జనసేన కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దౌర్జన్యానికి దిగారు. బూత్‌లోనికి చొచ్చుకు పోవడానికి ప్రయత్నించారు. అడ్డుకున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై కలబడ్డారు. దీంతో తోట రమేష్, కంచి గడ్డెయ్యలు స్వల్పంగా గాయపడడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మిగిలిన చోట్ల అంతా ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. విశాఖ డీఐజీ విశాల్ గున్నీ, జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కాగా సోమవారం ఉదయం రూరల్ గ్రామాల్లో పోలింగ్ చురుకుగా ప్రారంభమైంది. పోతయ్యవలసలో 93, మడపాంలో 84 శాతం పోలింగ్ నమోదైంది. ఉర్లాం, కంబకాయ, కరగాం, లుకలాం, మాకివలస, జమ్ము, తామరాపల్లి, సుందరాపురం, కామేశ్వరిపేటల్లో పోలింగ్ ఆశాజనకంగా జరిగింది. మహిళలు అధిక సంఖ్యలో ఓటింగ్‌కు తరలివచ్చారు.



నరసన్నపేట: మడపాంలో క్యూలైన్లో ఉన్న ఓటర్లు



సంతబొమ్మాళి: లక్కివలసలో సోమవారం సాయంత్రం ఏడు గంటల సమయంలో పోలింగ్ జరుగుతున్న దృశ్యం



కోటబొమ్మాళి: సొడాం, పాకివలస పోలింగ్‌బూత్‌ల వద్ద బారులుదీరిన ఓటర్లు

77.81 శాతం పోలింగ్

నరసన్నపేట నియోజకవర్గంలో 77.29 శాతం పోలింగ్ నమోనదైనట్టు రిటర్నింగ్ అధికారి రామ్మోహనరావు తెలిపారు. సాయంత్రం ఆరు గంటలకు ప్రాథమిక అంచనాల ప్రకారం ఈ మేరకు పోల్ అయినట్లు తెలిపారు. టోటల్ ఓట్లు 2,14,866 కాగా 1,67,193 ఓట్లు పోల్ అయినట్లు పేర్కొన్నారు.

నందిగాంలో..

నందిగాం: మండలంలోని 88 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం ఏడు గంటల నుంచే ఓటర్లు ఆయా కేంద్రాలకు చేరుకోవడంతో పోలింగ్ శాతం గంట గంటకు పెరిగింది. వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ ఓటు హక్కును తన స్వగ్రామమైన కణితూరులో తన భార్య..జెడ్పీటీసీ సభ్యురాలు భార్గవితో కలిసి వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి మహిళలకు చేసిన మేలుకు వారు రుణం తీర్చుకోడానికి పోలింగ్ కేంద్రాల వద్ద బారులుతీరి ఉండడమే నిదర్శనమని అన్నారు. మహిళలంతా జగనన్నకు మద్దతు ఇచ్చారని.. మరలా జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని జోస్యం చెప్పారు.

వడ్డినవలస, పెద్దలంబలో స్వల్ప ఘర్షణ

వడ్డినవలస, పెద్దలంబ, చిన్నగుజ్జువాడ పోలింగ్ కేంద్రాలలో స్వల్ప ఘర్షణలు చోటు చేసుకున్నాయి. టీడీపీ, వైఎస్సార్‌సీపీ వర్గాల మధ్య తోపులాటలు చోటు చేసుకోగా ప్రత్యేక బలగాలు ఇరువర్గాల వారిని చెదరగొట్టాయి. కుమ్మరిగుంట, అలుదు, వడ్డినవలస, పెద్దలంబ, బర్రి గ్రామాలలో సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించడంతో అక్కడ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రత్యేక బలగాలను బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఓటు కోసం ప్రయత్నం: కలెక్టర్‌కు ఫిర్యాదు

మండలంలోని బర్రి పోలింగ్ కేంద్రంలో ఆ పోలింగ్ కేంద్రం పరిధిలో లేని ఓటు వేయించేందుకు టీడీపీ వాళ్లు ప్రయత్నించగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు అడ్డుకున్నారు. దీనిపై సుమారు గంట పాటు పోలింగ్‌కు అంతరాయం కలిగింది. దీనిపై పీఓ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ సూచన మేరకు ఆ వ్యక్తికి ఓటును వేసే అవకాశం ఇవ్వలేదు.

రిగ్గింగ్‌కు యత్నం: అడ్డుకున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి మండలంలోని 38 పంచాయతీల్లో ఏర్పాటు చేసిన 74 పోలింగ్ కేంద్రాల్లో చిన్నపాటి గొడవలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అయితే పట్టుపురం, నిమ్మాడ, వాంద్రాడ, చవితిపేట, తులసిపేట, నారాయణవలస, సేదాం గ్రామాల్లో టీడీపీ శ్రేణులు రిగ్గింగ్‌కు ప్రయత్నించగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు వారిని అడ్డుకున్నారు. దీంతో ఆయా గ్రామాల్లో రెండు పార్టీల మధ్య స్వల్ప ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పోలీసుల హెచ్చరికలతో గొడవలు సద్దుమనిగాయి. దంత గ్రామంలో పోలింగ్ మందకొడిగా సాగింది. పోలింగ్ సమయం ముగిసినప్పటికీ ఓటర్లు క్యూలో ఉండటంతో సాయంత్రం ఆరు గంటలకు 200 మంది ఓటర్లకు అధికారులు స్లిప్పు ఇచ్చారు. రాత్రి 9.30 గంటల వరకూ పోలింగ్ జరిగింది.

దువ్వాడ శ్రీనివాస్ పర్యవేక్షణ..

తులసిపేట, నిమ్మాడ, వాంద్రాడ, హరిశ్చంద్రపురం, నారాయణవలస, చవితిపేట, తిలారు, నర్సింగపల్లి పోలింగ్‌బూత్‌ల వద్దకు వైఎస్సార్‌సిపి టెక్కలి అసంబ్లీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ వచ్చి పోలింగ్ సరళిపై పార్టీనాయకులు,కార్యకర్తలతో పర్యవేక్షణచేసారు.తులసిపేట బూత్‌వద్ద నాయకులకు, కార్యకర్తలకు భరోషా కల్పించేందుకు ఎక్కువసమయం నిరీక్షించారు.



నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద క్యూలైన్‌లో మహిళలు



జలుమూరు: అల్లాడలో బారులుదీరిన ఓటర్లు



సారవకోట: కుమ్మరిగుంటలో ప్రత్యేక బలగంతో బందోబస్తు పర్యవేక్షిస్తున్న ఎస్సై ఎస్.అప్పారావు



పోలాకి: మబగాంలో ఓటు హక్కును వినియోగించుకున్న ధర్మాన కృష్ణదాస్



నందిగాం: కణితూరులో ఓటు వేస్తున్న ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్



కోటబొమ్మాళి: తులసిపేటలో పోలింగ్ సరళిని గమనిస్తున్న దువ్వాడ శ్రీనివాస్



నందిగాంలో వీల్ చైర్‌లో వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్న మానసిక దివ్యాంగుడు



టెక్కలి: లింగాలవలసలో ఓటు వేసేందుకు వృద్ధురాలిని తీసుకువస్తున్న కుటుంబ సభ్యులు



పోలాకిలో వృద్ధుడిని ఓటు వేసేందుకు తీసుకెళ్తున్న కుటుంబ సభ్యుడు



కోటబొమ్మాళి: తులసిపేటలో వృద్ధుడిని వీల్‌చైర్‌లో తీసుకెళ్తూ..

టెక్కలి నియోజకవర్గంలో ప్రశాంత పోలింగ్



టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తున్న ఐజీ విశాల్ గున్నీ

- మొరాయించిన ఈవీఎంలు
- రాత్రి వరకూ కొనసాగిన పోలింగ్
- పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డీఐజీ విశాల్ గున్ని, జిల్లా ఎస్పీ రాధిక

టెక్కలి, టెక్కలి రూరల్: టెక్కలి నియోజకవర్గంలో స్వల్ప ఘర్షణలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. సోమవారం ఉదయం ఆరంభమైన పోలింగ్‌లో భాగంగా కొన్ని చోట్ల ఈవీఎంలు మోరాయించాయి. దీంతో టెక్కలి 100 పోలింగ్ బూత్, అంట్లవరం, చాకిపల్లి, దంత, మూలపేట పోలింగ్ కేంద్రాల్లో రాత్రి వరకు పోలింగ్ కొనసాగింది. జనరల్ పరిశీలకులు సందీప్‌కుమార్, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నూరుల్ కమర్ పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అలాగే ఐజీ విశాల్ గున్నీ, ఎస్పీ జీఆర్ రాధిక తదితరులు పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. టెక్కలి నియోజకవర్గంలో అత్యధికంగా మహిళా ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. సుమారు 78.06 శాతం పోలింగ్ జరిగింది. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ తదితరులు నియోజకవర్గంలో పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు.

క్లుప్తంగా

ఘనంగా అసిరిపోలమ్మ సంబరాలు


గ్రామంలో ఏర్పాటు చేసిన విద్యుత్ దీప అలంకరణలు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని కమలా యిపుట్టుగ–లండపుట్టుగ గ్రామదేవత అసిరి పోలమ్మ ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా బొరివంక బారిక మేళంతో, బాణసంచాల నడుమ అమ్మ వారిని గ్రామస్తులు కన్నుల పండువగా గ్రామంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన విశాఖపట్నంకు చెందిన శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే గ్రామ దేవత ఉత్స వాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని నిర్వాహకులు తెలిపారు.

ఓటర్లకు ఉచిత దంత వైద్య సేవలు

కాశీబుగ్గ: సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్ని కల్లో ఓటుహక్కు వినియోగించుకున్న ప్రతి ఒక్కరికీ రాయితీపై దంత వైద్య సేవలు అం దించనున్నట్లు డాక్టర్ మెట్ట లక్ష్మీనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 13న ఓటుహక్కు వినియోగించుకున్న వారికి పలాస మిస్టర్ డెంటిస్ట్ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో మే 14 నుంచి 17 వరకు ఉచిత సేవలు, అనంతరం అన్ని ట్రీట్‌మెంట్లపై 15 శాతం డిస్కౌంట్ ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 94920 55770, 89854 55770, 089452 93770 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఓటర్ స్లిప్ పేరుతో టీడీపీ ప్రచారం


ఓటరు స్లిప్‌తో కలిపి ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు ప్రకటన స్లిప్


ఓటరు స్లిప్‌ను పరిశీలిస్తున్న అధికారి

కాశీబుగ్గ: పలాస నియోజకవర్గం పరిధిలో సోమవారం జరిగిన ఎన్నికల ప్రక్రియలో భాగంగా టీడీపీ నాయకులు ఓటర్లకు సాయం అందిస్తున్నట్లు నటించి వారిని ఓటరు స్లిప్‌లతో ప్రభావితం చేశారు. పలాస, మం దస, వజ్రపుకొత్తూరు మండలాలతో పాటు పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి 284 పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు స్లిప్‌కు సూపర్ సిక్స్ పథకాలుతో పాటు, సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని స్లిప్‌లు అతికించి ఇచ్చారు. వాటిని అధికారులు పట్టుకుని చింపి ఓటర్లకు స్లిప్‌లను అందిం చారు. అన్ని కేంద్రాల వద్ద ఇదో సమస్యగా మారింది.

పోలింగ్ కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు


వైద్య శిబిరంలో సిబ్బందికి సూచనలు చేస్తున్న డీఐవో ఈశ్వరి

నరసన్నపేట: జిల్లా వ్యాప్తంగా ప్రతీ పోలింగ్ ప్రాంతంలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వ హించామని డీఐఓ ఈశ్వరి సోమవారం చెప్పా రు. మండలంలోని దేవాది పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆమె పరి శీలించారు. వేసవి దృష్ట్యా.. జిల్లా కలెక్టర్ ఆదే శాల మేరకు వీటిని ఏర్పాటు చేశామని అన్నా రు. బీపీ, సుగర్ రోగులు వచ్చి వినియోగించు కున్నారన్నారు. ఈసందర్భంగా వైద్య సిబ్బం దికి ఆమె పలు సూచనలు చేశారు.

రాత్రి 9 గంటల వరకూ పోలింగ్

జలుమూరు: మండలంలోని పలు పోలింగ్ కేంద్రా ల్లో సోమవారం రాత్రి తొమ్మిది గం టల వరకూ పోలింగ్ కొనాసాగింది. జలుమూరు మండలంలో పోలింగ్ ప్రశాంతం గా ముగిసింది. మధ్యాహ్నం వరకూ పోలింగ్ మందకొడిగా సాగగా.. సాయంత్రం నుంచి ఊపందుకుంది. దీంతో కేంద్రాల వద్ద ఓటర్లు బారులుదీరారు. అందవరం, అల్లాడ, చల్ల వా నిపేట, తిమడాం, శ్రీముఖలింగం గ్రామాల్లో ఈవీఎంలు మో రాయించడంతో పోలింగ్ అర గంట ఆలస్యం అయ్యింది. కాగా కరకవలస, అందవరం, జోనంకి, అల్లాడ తదితర పంచా యతీల్లో రాత్రి తొమ్మిది గంటల తరువాత కూడా ఓటింగ్ కొనసాగింది.

ఓటెత్తారు..!

సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన ఘట్ట మైన పోలింగ్ ప్రక్రియ చెదురుమ దురు ఘటనలు మినహా ప్రశాంత వాతావరణంలో సోమవారంతో ముగిసింది. ఉదయం ఏడు గంటలకే చాలా కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దివ్యాంగులు, అవ్వాతాతలు ఎండను సైతం లెక్కచేయకుండా పోలింగ్ కేం ద్రాలకు చేరుకొని ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. యువ ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. కొన్నిచోట్ల ఈవీఎంలు మొరాయించ డంతో అధికారులు అప్రమత్తమై సమస్యను పరిష్కరించారు.

- ప్రశాంతంగా ముగిసిన పోలింగ్
- కొన్నిచోట్ల స్వల్ప ఘర్షణలు
- ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్న మహిళలు, వృద్ధులు

కంచిలి: మండల పరిధిలో పోలింగ్ ప్రశాంతంగా పూర్తయ్యింది. 69 బూత్‌ల పరిధిలో ఉదయం 7 గం టల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్దేశిత సమయం పూర్తయినప్పటికీ కొన్నిచోట్ల పోలింగ్ కొనసాగింది. ఎస్‌ఆర్‌సీపురం పోలింగ్‌స్టేషన్‌లో మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా(లల్లూ), ఆయన సతీమణి, మాజీ ఎంపీపీ అనిత అగర్వా లాలు ఓటుహక్కు వినియోగించుకున్నారు. అదేవి ధంగా ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి కర్తలి పోలింగ్‌స్టే షన్‌లో, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి కేసర పడ పోలింగ్‌స్టేషన్‌లో తమ ఓటు హక్కును విని యోగించుకున్నారు.

ఓటుహక్కు వినియోగించుకున్న విజయ

సోంపేట: మండలంలోని పలాసపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ అభ్యర్థి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఆమెతో పాటు పిరియా శృతి, ఇచ్ఛాపురం బూత్ కన్వీనర్ పిరియా రాజారావు, జెడ్పీటీసీ తడక యశోద, సర్పంచ్ తడక జోగారావు తదితరులు ఉన్నారు. అలాగే పలాసపురం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ తన ఓటుహక్కు వినియోగిం చుకున్నారు. అలాగే జింకిభద్రలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ తన ఓటుహక్కును వినియోగించు కున్నారు.

వజ్రపుకొత్తూరులో...

మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నువ్వలరేవు, పల్లిసారథి గ్రామాల్లోని ఓటర్లు పోలిం గ్ సమయం ముగిసేసరికి బూత్‌లలో ఉండడంతో అక్కడ గంటన్నర పాటు పోలింగ్ లేటుగా ముగిసిం ది. స్వగ్రామం దేవునల్తాడ గ్రామంలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, శ్రీదేవి దంపతులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. పాతటెక్క లి, పీఎంపురం, గోవిందపురం, బెండి, నువ్వలరేవు తదితర గ్రామాల్లో మంత్రి పోలింగ్ సరళిని పరిశీ లించారు. పెద్ద మురహరిపురం పోలింగ్ కేంద్రం వద్ద మంత్రి పోలింగ్ బూత్‌లోకి వెళ్తుండగా మాజీ సైనికుడు అడ్డుకోవడంతో అక్కడ వైఎస్సార్‌సీపీ, టీడీపీ శ్రేణులు మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మంత్రి సెక్యూరిటీ, ఎన్నికల బం దోబస్తు పోలీసులు కలుగుజేసుకోవడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. మంచినీళ్లపేట పురుషుల పోలింగ్ బూత్‌లో ఈవీఎం మొరాయించడంతో దాదాపు గంట పాటు పోలింగ్ నిలిచిపోయింది. గోవిందపురం పంచాయతీ గూనాలపాడులో సైతం టీడీపీ కార్యకర్తలు దురుసుగా వ్యవహరించి గుం డాయిజం చెలాయించడంతో ప్రత్యేక పోలీసు బలగాలు వచ్చి చర్యలు చేపట్టడంతొ టీడీపీ కార్య కర్తలు అక్కడ నుంచి జారుకున్నారు.

కాశీబుగ్గలో...

పలాస నియోజకవర్గంలో సోమవారం నిర్వహిం చినటువంటి సార్వత్రిక ఎన్నికలు అనేక సమస్యలు, ఇబ్బందులు, ఘర్షణలు, లాఠీచార్జిల మధ్య ముగిశాయి. పలాస నియోజకవర్గ పరి ధిలో ఉన్నటువంటి మందస, పలాస, వజ్రపుకొ త్తూరు, పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలో 284 పోలింగ్ కేంద్రాల్లో 568 ఈవీఎంలను ఏర్పాటు చేశారు. సుమారు 36కు పైగా ఈవీఎంలు కొన్నిచోట్ల పనిచేయక తీవ్ర ఇబ్బందులకు గుర య్యారు. తాళ్లభద్రలో ఒక మహిళ సమయం అయ్యాక రావడంతో ఓటు వేయడానికి అవకాశం ఇవ్వలేదు.

కవిటిలో...

మండలంలోని 7 పోలింగ్ కేంద్రాల పరిధిలో జరి గిన సార్వత్రిక ఎన్నికలు శాంతియుత వాతావరణం లో ముగిశాయి. ఉదయం ఏడు గంటలకే దాదాపు మండలవ్యాప్తంగా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడంతో క్యూలో బారులుతీరారు. మధ్యాహ్నానికి పోలింగ్ సరళి ఊపందుకుంది. బల్లిపుట్టుగ, పెద్దకర్రివానిపాలేం, కపాసుకుద్ది గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో చివరి గంటల్లో ఓటర్లు పోటెత్తడంతో పోలింగ్ చాలాసేపు నిర్వహిం చాల్సి వచ్చింది.

సోంపేటలో...

మండలంలోని 79 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎర్రముక్కాం గ్రామంలో క్యూలో ఇరువర్గాల మధ్య చిన్నపాటి గొడవ జరిగింది. పోలీసుల రాకతో సద్దు మణిగారు. బెంకిలి, పలాసపురం, బారువ, కర్త లిపాలేం, సోంపేట, జింకిభద్ర తదితర పంచాయ తీల్లో 6 గంటల తర్వాత కూడా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోడానికి క్యూలో వేచి ఉన్నారు. తహసీల్దార్ విజయ్‌కుమార్ పరిశీలన చేశారు.

ఇచ్ఛాపురంలో...

మున్సిపాలిటీలో 30 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులుతీరారు. మహిళలు, యువత, వృద్ధులు అధిక సంఖ్యలో ఓటుహక్కును వినియోగించుకు నేందుకు ఉత్సాహంగా తరలివచ్చారు.


ఇచ్ఛాపురం: ఓటుహక్కు వినియోగించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి


కవిటి: పోలింగ్ కేంద్రం వద్ద నేతలతో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ


ఇచ్ఛాపురం: ఓటుహక్కుని వినియోగించుకున్న మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య


సోంపేట: పలాసపురంలో ఓటుహక్కును వినియోగించుకుంటున్న పిరియా సాయిరాజ్


కాశీబుగ్గ హైస్కూల్ వద్ద ఓటువేయడానికి బారులుతీరిన ప్రజలు


కాశీబుగ్గ: పలాస యూపీ స్కూల్ వద్ద ఓటు వేసేందుకు వృద్ధుడిని తీసుకెళ్తున్న దృశ్యం


ఇచ్ఛాపురం: వీల్‌చైర్ సాయంతో కుటుంబ సభ్యులతో కలిసి ఓటువేయడానికి వచ్చిన వృద్ధురాలు


సోంపేట: పలాసపురం పోలింగ్ కేంద్రం వద్ద ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, పిరియా సాయిరాజ్ తదితరులు


కాశీబుగ్గ: పలాస ఉదయపురంలో బారులుతీరిన ఓటర్లు


కాశీబుగ్గ: ఓటు వేసిన యువ దంపతులు


కంచిలి: ఎస్‌ఆర్‌సీపురం బూత్‌లో ఓటు వేసి వస్తున్న మాజీ ఎమ్మెల్యే లల్లూ దంపతులు


కంచిలి: నువాగుడలో ఓటు వేయడానికి వృద్ధురాలిని తీసుకొస్తున్న కుటుంబ సభ్యులు


వజ్రపుకొత్తూరు: దేవునల్తాడలో ఓటు వేసేందుకు వృద్ధురాలిని తీసుకెళ్తున్న మహిళలు


కంచిలి: జలంత్రకోటలో దివ్యాంగుడిని ఓటు వేయడానికి తీసుకెళ్తున్న తల్లిదండ్రులు


కంచిలి: మనవడి సాయంతో జలంత్రకోటలో ఓటువేసి తిరిగి వస్తున్న వృద్ధుడు


వజ్రపుకొత్తూరు: మొదటిసారి ఓటుహక్కు వినియోగించుకున్న ఆనందంలో యువతులు


వజ్రపుకొత్తూరు: పాతటెక్కలి పోలింగ్ కేంద్రం వద్ద ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు


కవిటి: శిలగాంలో ఓటుహక్కు వినియోగించుకున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు


కవిటి: బెజ్జిపుట్టుగలో బారులుతీరిన ఓటర్లు


కవిటి: కవిటి కొత్తూరు పోలింగ్ బూత్‌లో వేచివున్న ఓటర్లు


సోంపేట: బెంకిలి బూత్‌లో క్యూలో వేచివున్న ఓటర్లు


ఇచ్ఛాపురం రూరల్: క్యూలో ఉన్న మండపల్లి ఓటర్లు


ఇచ్ఛాపురం రూరల్: తొలిసారిగా ఓటుహక్కు వినియోగించుకున్న బిర్లంగి యువతులు


వజ్రపుకొత్తూరు రూరల్: ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ఓటర్లు


ఇచ్ఛాపురం రూరల్: ఉత్సాహంగా ఓటు వినియోగించుకున్న మండపల్లి యువతులు


ఇచ్ఛాపురం రూరల్: కేశుపురంలో ట్రై సైకిల్‌పై ఓటు వేయడానికి వెళ్తున్న వృద్ధురాలు


ఇచ్ఛాపురం రూరల్: యువకుడు సాయంతో ఓటు వేసేందుకు వస్తున్న కేశుపురం వృద్ధుడు


సోంపేట: మొదటిసారి ఓటుహక్కు వినియోగించుకున్న విద్యార్థినులు


వజ్రపుకొత్తూరు రూరల్: హరిపురంలో బంధువులు సాయంతో ట్రై సైకిల్‌పై వస్తున్న వృద్ధుడు